విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 23 ఆగస్టు 2024 8 పేజీలు

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- సెప్టెంబర్ 11 నుంచి కొత్త ఇసుక పాలసీ
- జిల్లాలో మూడు ఇసుక స్టాక్ పాయింట్లు
- అందుబాటులో 4వేల మెట్రిక్ టన్నుల ఇసుక
- విలేకరుల సమావేశంలో కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌తో కలిసి ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లాలో ఉచిత ఇసుక పంపిణీ గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11వ తేదీన నూతన ఉచిత ఇసుక విధానం వస్తుందన్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో 4వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. అవసరమైన పక్షంలో పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్ సమీపంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక లోడింగ్, రవాణాకు సంబంధించి ఒక ఇన్ వాయిస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక లోడింగ్‌కు సంబంధించి నిర్దేశించిన సమయానికి మాత్రమే వాహనాలు స్టాక్ పాయింట్ వద్దకు రావాలన్నారు. రవాణాకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలకు వాటి కేటగిరి వారీగా నిర్దిష్ట చార్జీలను నిర్ధారించామన్నారు. అనధికారికంగా ఇసుక తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్లు 1800 599 4599 లేదా 6281799518 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై పీ.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏఎస్పి.కె.నాగేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాధరావు ఉన్నారు.

ఒంగోలుకు ఎయిర్‌పోర్ట్

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి
- భూసేకరణకై అధికారులతో సమావేశం
- 723 ఎకరాలే లక్ష్యంగా ముందుకు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా కేంద్రమైన ఒంగోలుకు ఎయిర్‌పోర్ట్ రానుంది. ఎంతో కాలంగా జిల్లా వాసులు ఎయిర్‌పోర్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం చల్లని కబురు అందించింది. అందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికై ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, నగర మేయర్ గంగాడ సుజాతలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎయిర్ పోర్టులు, పోర్టుల వంటి మౌలిక సదుపాయాల విస్తరణతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తాను 2004లోనే ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించానని తెలిపారు. ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్టు చాలా అవసరమన్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్, ఆక్వా, పొగాకు పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు ప్రాంతాల్లో భూమిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. కారణాంతరాల వల్ల అప్పట్లో ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి ప్రస్తావించారని ఇందులో ఒంగోలు కూడా ఉందన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ గతంలో ప్రతిపాదించిన 723 ఎకరాల భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ, ఒంగోలు నగరానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములు ఉన్నాయన్నారు.

గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి 2లో..

4లో.. ఎండుతున్న పంటలు

మహిళల ఆర్థిక అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పొదుపు సంఘాలలోని మహిళల ఆర్థిక అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం అమలు తీరుపై డిఆర్‌డిఏ,బ్యాంక్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల స్థాపనకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు.పిఎంఈజిపి పథకం కింద 394 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం చేరుకోవాలన్నారు.పరిశ్రమల స్థాపనకు బ్యాంక్ అధికారులు విస్తృతంగా రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన మాదిరిగా 100 రోజులలో చేరుకోవలసిన లక్ష్యాలపై ప్రణాళికలు రూపొందించాలన్నారు.వంద రోజులలో 1,961 సంఘాల మహిళలకు రూ.1,961 లక్షల రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆయన ఆదేశించారు.డిఆర్‌డిఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి వై.పిచ్చిరెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి వై.రామకృష్ణ,ఎల్‌డిఎం శివకృష్ణ,బ్యాంక్ అధికారులు,డిఆర్‌డిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుండవు

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య
- చీరాలలో ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం
- జాతీయ సమితి సమ్మేళనం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల : కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుండవని కార్మిక హక్కులను హరించే వారికి ప్రజలు బుద్ధిచెపుతారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట సుబ్బయ్య అన్నారు. బాపట్ల జిల్లా చీరాలలో గురువారం ఏఐటీయూసీ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం చీరాల పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా అధ్యక్షతన జరిగిన ఎస్.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కార్మిక వర్గాల సాధించుకున్న హక్కులు, చట్టాలు ప్రభుత్వాలు విస్మరిస్తున్న పరస్థితులు నేడు కేంద్ర రాష్ట్రాల్లో తరచుగా చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్మికుల అభ్యున్నతికి పాటు పడే ప్రభుత్వాలకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. కార్మిక వ్యతిరేఖ విధానాలు వీడి కార్మికుల ఉన్నతికి కృషి చేయాలని ప్రభుత్వాలకు సూచించారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. నూతన ప్రభుత్వం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు సంక్షేమ నిధికి విరాళం ఇస్తానని హామీ ఇచ్చారని సత్వరమే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ గత నెలలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఆశ, అంగన్ వాడి, మధ్యాహ్న భోజన పథకం, ప్రభుత్వ పాఠశాలల అయాలుగా పని చేసే అతి కింది స్థాయి కార్మికులను కక్ష సాధింపు ధోరణితో బలవంతంగా ఉద్యోగాల నుంచి తొలగించడం, తమ పార్టీ అనుకూలురను నియమించుకోవడం ప్రభుత్వానికి తగదన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని,క్రింది స్థాయి గౌరవ వేతనం తీసుకునే ఉద్యోగులకు నెలవారీ జీతాలు సక్రమంగా ఇవ్వట్లేదని వారంతా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన

మిగతా 2లో ...

నేడు గ్రామ సభకు మంత్రి, కలెక్టర్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర వ్యాప్తంగా జరుగు గ్రామ సభల్లో భాగంగా నేడు శుక్రవారం మండల కేంద్రమైన సీఎస్‌పురంలో జరిగే గ్రామ సభకు మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఇతర అధికారులు హాజరవుతున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) తెలిపారు. కావున ఈ గ్రామ సభకు మండలంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గ్రామ సభను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా మండలంలో నెలకొన్న సమస్యలను నేడు జరిగే గ్రామ సభలో మంత్రి, కలెక్టర్ దృష్టికి మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే సమస్యలు పరిష్కరించుకోవచ్చని, కావున ఈ గ్రామసభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వెంగయ్య కోరారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సంధర్భంగా బాపట్ల ఏరియా వైద్యశాలలో చిరు యువత జిల్లా నాయకులు వి.చంద్రమోహన్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి రక్తదాన శిబిరంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కూడా చిరంజీవికి అభిమాని నేనని, అయన చేసే సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తి ఇస్తున్నాయన్నారు. చిరంజీవి యువత ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలిచారని,ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన చిరంజీవి యువత జిల్లా నాయకులు విష్ణుమొలకల చంద్రమోహన్, శాంతం సర్కార్, నిశ్చల దాసు,గొట్టిపాటి శ్రీకృష్ణ, మాసానికి బాలాజీ,ఇక్కుర్తి అజయ్,యాసం రాజా రమేష్,సంగీత ఏసోబు, డి.హెచ్.బెంజి, తోట సందీప్, దొంతి బోయిన గంగారెడ్డి బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పడమటి ధర్మారావు, మాడా రామకృష్ణ, తిమ్మన శేషు,కంచర్లపల్లి నరేంద్ర, చిరంజీవుల లక్ష్మణ్,నరసింహా తెలుగుదేశం పార్టీ పట్టణఅధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులకి తాండ్ర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుడు పీట్టు వెంకట సుబ్బారెడ్డి కుమారుడు విజయ్ గిరిధర్ రెడ్డి అంబికా నాగలక్ష్మి రెడ్డిల వివాహ రిసెప్షన్ వేడుకలలో మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనిక సభ్యులుతొ కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, కార్యదర్శి సయ్యద్ అఖిల్,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,సీనియర్ మాజీ సైనికులు డి.వెంకటేశ్వర్లు,బక్కా రామకృష్ణా రెడ్డి, షేక్ కరిముల్లా, రుక్మదర రావు,రాంప్రసాద్ రెడ్డి,బసివి రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుండవు

(మొదటిపేజీ తరువాయి)

వారేనని వారికి ఉద్యోగ భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న కాలంలోనైనా నూతన కూటమి ప్రభుత్వం చిరుద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సెప్టెంబర్‌లో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనం గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు మేడ వెంకట్రావు,ఎపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కోటి దాసు,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వేంకటేశ్వర్లు,అంగన్ వాడి జిల్లా కన్వీనర్ ఎస్ వాణి శ్రీ, చీరాల నియోజకవర్గ భవన నిర్మాణ రంగ కార్యదర్శి చిరుమల ప్రకాష్, ప్రభుత్వ పాఠశాలల అయాల జిల్లా కన్వీనర్ సుజాత,సివిల్ సప్లైస్ జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య, అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి కె ఎల్ డి ప్రసాద్,చీరాల నీయోజక అధ్యక్షులు అచ్యుతుని బాబురావు,రామేశ్వరం కుమార్,మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మాల్యాద్రి,బల్లికురవ ఆటో యూనియన్ అధ్యక్షులు ఏసు, కార్యదర్శి మెరి బాబు,కోశాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

ఉపాధి హామీ పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ

విశాలాంధ్ర-టంగుటూరు : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీ.ఆర్. కృష్ణ తేజ మైలవరపు గురువారం టంగుటూరు మండలంలో సూరారెడ్డిపాలెం జయవరం గ్రామాలలో పర్యటించారు. నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామసభలను ఏర్పాటు చేయాలని భావించిన నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూరారెడ్డిపాలెంలోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి సందర్శించి ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. రోజుకు ఎంత కూలి గిట్టుబాటు అవుతుంది అని కూలీలను అడుగగా రోజుకు సరా సాయి 231 రూపాయలు మాత్రమే వస్తుందని వారు కమిషనర్ కు తెలియజేశారు. వెంటనే ఆయన ఉపాధి హామీ సిబ్బందితో కొలతలు వేయించి ప్రతి కూలీకి కనీస వేతనం 300 తగ్గకుండా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులు నెలకొలడంతో గ్రామాలలో పనులు తక్కువగా ఉన్నాయని ఇప్పటికే 90 రోజులకు పైగా పని దినాలు పూర్తయ్యాయని 100 రోజులకు పైగా పని దినాలను కల్పించాలని ఉపాధి హామీ కూలీలు కమిషనర్ కు విన్నవించారు. వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఆయన పని దినాలు పెంపుదల గురించి త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం మండలంలోని జయవరం గ్రామంలో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో పాల్గొని రైతు పొలంలో మొక్కను నాటారు. ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో గోకులం షెడ్స్‌కు సంబంధించి అన్ని పనులను తీర్మానాలు పొంది ప్రపోజల్స్ సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఏ ఈ డి ఈ లకు సూచించారు. అలాగే మండలంలో హార్టికల్చర్ 14 ఎకరాలలో సాగు చేయాల్సి ఉండగా ప్రస్తుతం ఐదు వేల ఎకరాలలో మాత్రమే సాగు చేస్తున్నారని దీనిపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఈ కార్యక్రమంలో డ్వామా పిడి బి అర్జున్ రావు, జడ్పీ సీఈఓ పద్మావతి, డిపిఓ ఉషారాణి, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వందర్ మాస్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటస్వామి, ఎంపీడీవో రత్నజ్యోతి, ఏపీవో సుభాషిణి, కాకుటూరి వారి పాలెం జయవరం గ్రామాల సర్పంచ్ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఉచిత ఇసుక రవాణా చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా వాహనాల రవాణా చార్జీలను నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు.జిల్లాస్థాయి ఇసుక పర్యవేక్షణ కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది.ఇసుక రవాణాపై అధికారులు,వాహన యాజమానుల అభిప్రాయాలను స్వీకరించిన తదుపరి చార్జీలను నిర్ణయించారు.ఇసుక అక్రమంగా తవ్వకాలు జరిపినా, అక్రమంగా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించి పనిచేయాలని ఆయన సూచించారు. ఉచిత ఇసుక విధానం సమర్థంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు.మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలను నియమించి,ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఆయన చెప్పారు. ప్రజల అవసరాలకు తగినట్టుగా ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య రానివ్వరాదని ఆయన సూచించారు.ఇసుక రవాణా చేసే వాహనాలకు యూనిక్ ఐడి ఉంటేనే అనుమతి ఇవ్వాలని, లేకుంటే సీజ్ చేయాలని ఆదేశించారు. సచివాలయంలో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామన్నారు.సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి. సుబ్బారావు, మైన్స్ ఏడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హైచ్‌ఐవీ నియంత్రణకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - కొరిశపాడు :

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్‌వారు మీకు తెలుసా హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై గురువారం కొరిశపాడు మండలం రాచపూడి గ్రామం సచివాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీఆర్‌పి గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్‌ఐవి,లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించారు. రాష్ట్రంలో ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని మీకు తెలుసా అన్న నినాదంతో నాకో ఏపిశాక్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ చేపడుతోంది.ఇందులో భాగంగా హెచ్.ఐ.వి ఎలా వస్తుంది ఎలా రాదు ఒక వేళ హెచ్ ఐ వి పాజిటివ్ అయితే ఏ ఆర్ టి మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు.ప్రజలు హెచ్‌ఐవి గురించిన అవగాహన కలిగి ఉండాలని అలాగే మీరు మీ గ్రామములో హెచ్‌ఐవి గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చర్చించాలని తెలియజేశారు.యువత చెడు సావాసం చెడు మధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండి హెచ్.ఐ.వి బారిన పడకుండా జీవితాన్ని కాపాడుకోవాలని బార్బర్ షాపులో ట్రిమింగ్ ద్వారా ట్యాటుల ద్వారా పచ్చ బొట్లు ద్వారా,మాదక ద్రవ్యాల గంజాయి డ్రగ్స్ ద్వారా హెచ్‌ఐవి వస్తుంది అని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అలాగే ఎమ్ ఫాక్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి జాగ్రతగా ఉండాలని తెలియజేశారు.అలాగే స్థానిక లింక్ వర్కర్ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని వారిని వివక్షతకు గురిచేయకూడదని అలాగే హెచ్‌ఐవి,ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యాక్టు-2017 గురించి 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలియజేశారు.అనంతరం ప్రతి ఒక్కరికీ కరపత్రాలు పంపిణీ చేసి గ్రామ ప్రజలచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్‌పి గాలి స్వరూప్ కుమార్ స్థానిక లింక్ వర్కర్ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఎల్‌హెచ్‌పిఏ,ఆశా వర్కర్స్ టార్గెట్ పాపులేషన్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

నైట్ బీట్ విధుల్లో పోలీసులు

విశాలాంధ్ర-కొమరోలు : నేరాలను అరికట్టేందుకు రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలమేరకు ఎస్ఐ మధు సుధన్ రావు, పోలీసులు సిబ్బంది రాత్రిపూట నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ పహారా, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని వేలిముద్ర ఆధారంగా విచారిస్తూ రాత్రి పెట్రోల్ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎటువంటి నేరాలు జరుగకుండా పోలీసుల తనిఖీలు మరియు అనుమానితులను విచారించడం మరియు గస్తీ తిరగడం వంటివి నిరంతరం చేస్తున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

ఎస్ఐ వై.నాగరాజు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వై నాగరాజు అన్నారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా వై నాగరాజు గురువారం నూతన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ నాగమల్లేశ్వరరావు బదిలీపై టంగుటూరు పోలీస్ స్టేషన్కు వెళ్లారు. ఒంగోలు డిటిసిలో పనిచేస్తున్న వై నాగరాజు ముండ్లమూరు పోలీస్ స్టేషన్కు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిసరాల్లో లా అండ్ ఆర్డర్ పై విచారించి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావివ్వకుండా సమన్వయంగా వ్యవహరి స్థానని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, సిబ్బంది మరియబాబు ,ప్రేమనిధి, పున్నారావు, లక్ష్మీదేవి, కాశీ రాజు, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు ఎదగాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన తోడేటి గోపిని సీఎస్‌పురం ఏపీటీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపిని, మాజీ ఎంపీపీ తోడేటి అల్లురయ్యలను ఏపీటీఎఫ్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్, డి సుబ్బరాయుడు, కె చెన్నయ్య జి రామకృష్ణ షేక్ హమ్మద్, జి వేంకటేశ్వర్లు, బి చిన్న నారాయణ, రఫీ, నన్నసాని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయానికి తాగునీటి పైపులైన్

భూమి పూజ చేసిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 నుంచి నవోదయ విద్యాలయ వరకు 79 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్ లైన్ పనులకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి,ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు నవోదయ విద్యార్థులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అతిథులు పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ నవోదయ విద్యార్థుల మంచి నీరు కోసం పడుతున్న ఇబ్బందులు తొందరలో తొలగిపోతాయని అన్నారు,పైప్ లైన్ పనులు పూర్తి అయిన వెంటనే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి మంచి నీటిని అందిస్తామని అన్నారు,గతంలో ఇక్కడకి వచ్చిన తనకు విద్యార్థులు త్రాగునీరు వసతి లేకపోవడంతో తాము ఇబ్బంది పడుతున్నామని తన దృష్టిని తీసుకు వచ్చిన పిదప ఢిల్లీ లోని నవోదయ ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, అయినాబత్తిని ఘనశ్యాం, తాతా ప్రసాద్, ఆళ్ల శ్రీనివాసులరెడ్డి తోపాటు నవోదయ ప్రిన్సిపల్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు విద్యార్థులకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. దోర్నాల గవర్నమెంట్ హాస్పటల్ ఆప్తమలిక్ అసిస్టెంట్ ఎస్ కవిత పాల్గొని కంటి పరీక్షలు చేశారు. మొత్తం 800 మందికి కంటి పరీక్షలు చేయగా 88 మందికి కంటి అద్దములు అవసరమైనవి. ఈ 88మందికి త్వరలో కంటి అద్దాలు అందజేస్తాముఅని అన్నారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు. ఎస్ వి.నారాయణ రెడ్డి గారు. ఆరోగ్యామిత్ర. మందగిరి చంద్రశేఖర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమేర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా సమేత శ్రీ కోదండరామస్వామి దేవస్థానములు విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్య క్రమాలు గత ఐదు రోజుల నుండి జరుగుచున్నవి. గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వాదాలు పొందారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శేష వస్త్రాలతో సత్కరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ దశ ప్రవేశాలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రెండవ దశ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి రమణ తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ధ్రువపత్రాల పరిశీలన కోర్సులు కళాశాల ఎంపికకు వెబ్ ఆప్షన్ నమోదుకు 23వ తారీకు నుంచి 25వ తారీకు వరకు అవకాశం కల్పించారు. 29న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ మూడో తారీకు వరకు కళాశాలలో చేరవచ్చు అని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వి రమణ తెలియజేశారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేయనుకోవాలని కోరారు.

పోలీస్ స్టేషన్ వద్ద యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్య చేసుకుంటానని, ఎలుకల మందు తింటూ ఓ వ్యక్తి హల్చల్ చేశాడు. బాధితుడి కథనం మేరకు జమ్ములపాలెం గ్రామానికి చెందిన పక్కిల కుమార్ బాబు తనపై కొందరు దాడి చేసి చితకబాదారని వారిపై కేసు పెట్టాలని పోలీస్ స్టేషన్కు వస్తే నా ఫిర్యాదును పోలీసులు స్వీకరించలేదని కారణంగా మనస్తాపానికి గురయ్యానని తెలిపాడు. దీంతో బంధువులు పోలీసుల ముందే ఎలుకల మందు తిన్నాడు. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు పోలీసులు 108కు సమాచారం అందించి అంబులెన్స్‌లో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు.

నేడు దోర్నాల మండలంలో గ్రామ సభలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడే దోర్నాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాసర్‌రెడ్డి తెలిపారు. గురువారం అందుకు సంబంధించి విధి విధానాలపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రేపు జరిగే గ్రామ సభల్లో ఆయా పంచాయతీలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కూలీలు హాజరుకావాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాల్లోని శ్రీశైలం ఆర్టీసీ కంట్రోలర్ గాదె బ్రహ్మారెడ్డి కుమారుడి వివాహానికి గురువారం ఎర్రగొండ పాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, ఆలూరు ఎమ్మెల్యే విశ్వరూప్ మరియు వైసీపీ నాయకులు, స్థానిక లహరి ఫంక్షన్ హాల్ నందు జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అనంతరం దోర్నాల్లో రాజారావు కాశి రాములు వివాహ కార్యక్రమానికి, మరియు మండలంలోని యక్కంటి లింగారెడ్డి, పలువివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్, గంటా వెంకట రమణారెడ్డి, గంటా గురువారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్, యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డవాని పల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి, అల్లు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర-మార్కాపురం : డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణ ఎస్ఐగా ఎం సైదాబాబు, రూరల్ ఎస్ఐగా ఎం అంకమ్మరావులు గురువారం ఆయా పోలీసు స్టేషన్లలో బాధ్యతలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ పట్టణం, రూరల్ ప్రాంతాల్లో శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అదే సందర్భంలో ప్రజలు కూడా తమకు సహకరించాలని వారు కోరారు. పట్టణ ఎస్ఐ సైదాబాబు పామూరు నుంచి ఇక్కడికి బదిలీ కాగా రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అంకమ్మరావు పెద్దదోర్నాల నుంచి రూరల్ ఎస్ఐగా బదిలీ అయ్యారు.

వైసీపీ ఎమ్మెల్యేలకు స్వాగతం



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని స్థానిక లహరి ఫంక్షన్ హాల్‌లో మరియు వివిధ గ్రామాలలో జరుగు వివాహాల కార్య క్రమానికి హాజరైన ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే, తాటిపర్తి చంద్రశేఖర్‌కు మరియు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిలను దోర్నాల మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, మరియు గంట గురువారెడ్డి, మరియు వెన్న పాండురంగారెడ్డి, వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలకు శాలువలతో పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కర్ర మల్లారెడ్డి, వెన్న సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని మురుగమ్మి గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని గురువారం స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ మండలంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్య పరిష్కారంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని ఆశాభావ వ్యక్తం చేశారు. త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఉగ్ర వెంట మండల తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

కలెక్టర్ ఆదేశించినా చర్యలు శూన్యం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కాటి వీరన్న చెరువు కట్ట వద్ద ఉన్న సచివాలయం దగ్గర కట్టకి ఇరువైపులా ఎరువు దిబ్బలతో దుర్వాసన వస్తోంది. నిత్యం ఉన్నత పాఠశాలలో చదివే పిల్లలు ఈ దిబ్బలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ పర్యటన సందర్భంగా దిబ్బలు తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలిచ్చి నెల రోజులైనా వీటిని తొలగించలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఎరువు దిబ్బలు తొలగించాలని కోరుతున్నారు.

వర్గీకరణపై సుప్రీం తీర్పును సమీక్షించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునస్సామీక్షించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమీతీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునస్స మీక్షించాలని వారు కోరారు. ఈ తీర్పు వల్ల ఎస్సీ సామాజిక వర్గంలో ఒక సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని, ఎస్సీలను ఏ,బి,సి,డి వర్గాలుగా విభజన చేయడాన్ని గతం లోనే సుప్రీంకోర్టు కొట్టివేసిందని అన్నారు. ఇది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ కాదని పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు.అన్నదమ్ముల్లా జీవించే మాల,మాదిగల మధ్య చిచ్చుపెట్టే కుట్రలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటిశ్రీను,ఎలిశ ల.ఏడుకొండలు వెంకటేశ్వర్లు, నాసరయ్య, అంజిబాబు, చిన్న ముసలయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఖరీఫ్‌లో ముందస్తు వర్షాలతో వరుణుడిని నమ్ముకొని పంటలు సాగు చేసిన రైతన్నలు తర్వాత కాలంలో వరుడు మాయమై పోతుండడంతో ఎండుతున్న పంటలతో రైతన్న విలవిలాడుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో మొక్కజొన్న సాగు చేశారు. పంటలు బాగా ఎదిగి కంకి దశకు వచ్చేసరికి వరుడు మొఖం చాటేసాడు. దీంతో తీవ్ర ఎండలతో పాటు గాలులకు పంటలు ఎండు ముఖం పట్టాయి. వేలకు వేలకు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతన్నలు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

6 ఎకరాలు సాగుచేశాను
- అంబటి శ్రీనివాసరెడ్డి,
రైతు, చంద్రగిరి గ్రామం

ఆరు ఎకరాలు సాగు చేశాను ఎకరాకు పాతిక వేలు పెట్టుబడి పెట్టి మొత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు అయ్యింది. మరో రైతు అంబటి తిరుపతిరెడ్డి ఆరు ఎకరాల మొక్కజొన్న వేసి 1,50,000 పెట్టుబడి పెట్టి చేతికి అంది వచ్చే దశలో మొక్కజొన్న ఎండిపోతుంటే చూస్తూ చెమ్మ గిల్లే కళ్ళతో బాధపడుతున్నారు. మొక్కజొన్న బాగా కంకి కి వచ్చే దశలో ఉంది. అయితే వర్షం లేకపోవడంతో రెండు ముఖం పట్టింది. అధికారులు పంటలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలి.

హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మార్కాపురం : హెచ్ఐవి సుఖ వ్యాధులు వాటి రుగ్మతల వలన వచ్చే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రాజెక్టు మేనేజర్ కటికల విజయ కుమారి తెలిపారు. హెచ్ఐవి మీకు తెలుసా ? హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మార్కాపురం పట్టణ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది, ఐ.సి.టి.సి కౌన్సిలర్ రాజు ఎస్.టి.డి కౌన్సిలర్ వెంకటేష్ ఏఆర్టి కౌన్సిలర్ పోతురాజులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి హ్యాండ్సప్ కంఫాషన్ సిబ్బంది ఎస్.కె షబానా, ఎస్.కె ముబీనా, ఏఎన్ఎం కె.విజయ కుమారి, బి.శ్రావణి, పూర్ణకంటి తిరుమలయ్య పాల్గొన్నారు.

చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మిత్రమండలి ఆద్వర్యంలో గురువారం ఘనముగా నిర్వహించారు. పట్టణంలోని సునందా వికలాంగుల సంక్షేమం కార్యాలయం లో వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీరు కట్టు రసూల్, నక్క తిరుపతయ్య, రాంమూర్తి, బ్రహ్మనాయుడు, గంజికుంట సుబ్రహ్మణ్యం, గంధం వీరు నారాయణ,కటకం భాను,జంతిక శ్రీను, ఆఫ్రిద్, గాడి మాల కొండయ్య, సునంద వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందికట్టు హజరత్, వికలాంగులు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

విశాలాంధ్ర-పామూరు : పేద విద్యార్థినిలు విద్యను అభ్యసించే పాఠశాల విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ కే.సజన అన్నారు. గురువారం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు ను చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మమ్మీ డాడీ సెంటర్ లో కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయమునకు 10వేలు రూపాయలు విలువ చేసే వాటర్ రిఫ్రాజేటర్ ను అందజేసి విద్యార్థినిలకు స్వీట్స్ పంచి పెట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ సంజన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ మండల అధ్యక్షులు షేక్ సందని. జనసేనా నాయకులు వెంగల్ శెట్టి బాబూరావు, వెంకట్ రమిసెట్టి సునీల్, గోస్ట్ సునీల్, టీ కొట్టు మాలి, తిరుపాలు వాసు తదితరులు పాల్గొన్నారు.

'కస్తూర్బా'లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయమును జిల్లా విద్యాధికారి డి సుభద్ర గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినిల సిబిఎస్ఇ సిలబస్ లో టాబ్ బేసిడ్ పరీక్షలు ను పరిశీలించి తగుచూచనలు చేశారు. ప్రిన్సిపాల్ కే సజన మరియు ఉపాధ్యాయినీలతో సమావేశమై ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధులను చేయాలన్నారు. పాఠశాల పనితీరుపై జిల్లా విద్యాధికారి సుభద్ర సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట మండల విద్యాధికారి జి కరుణ కుమారి ఉన్నారు.

పామూరు సీఐగా భీమా నాయక్ బాధ్యతలు

విశాలాంధ్ర-పామూరు : సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం. భీమా నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. భీమానాయక్ ఒంగోలు డి.సి.ఆర్.బి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారిస్తానన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారమునకు కృషి చేస్తానన్నారు. జూదం, గంజాయి లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అటువంటి వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశాలాంధ్ర

అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తన సిబ్బందితో కలిసి స్కూల్‌ని గురువారం సందర్శించారు. బాపట్ల టౌన్ అక్బర్ పేటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను కమిషనర్ స్కూల్ ప్రిన్సిపల్ భవాని దేవితో కలసి తరగతి గదులు,వసతి గృహం,కంప్యూటర్ ల్యాబ్, ప్రాక్టికల్ ల్యాబ్స్, డైనింగ్ ఏరియాలను పరిశీలించారు. స్కూల్ ప్రిన్సిపల్ భవాని దేవి మాట్లాడుతూ సుమారు 640 పైచిలుకు విద్యార్థినిలు ఉన్న తమ పాఠశాలలో వ్యర్థాలు, చేత్త, అధికంగా ఉంటుందని ప్రతిరోజు ఆ వ్యర్థాలు,చేత్త ను తొలగించే విధంగా శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని కమీషనర్‌ని కోరారు. దాతల సహాయముతో మూలన పడ్డ ఆర్వో ప్లాంట్‌ని పునరుద్ధరించాలని,కెమిస్ట్రీ ల్యాబ్‌లో ఫర్నిచర్ లేక విద్యార్థినిలు ఇబ్బంది పడుతున్నారని ఇంకా పలు సమస్యలు కమిషనర్ నిర్మల్ కుమార్‌కి

వివరించారు. స్కూల్లో ఉన్న ప్రధానంగా మంచినీటి సమస్యను గురించి భవాని దేవి కమిషనర్‌కి తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలపై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి తీసుకువెళ్లి తగిన విధంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అవకాశం ఉన్నంత మేరకు ఎమ్మెల్యేను కూడా స్కూలుకి ఆహ్వానించి స్వయంగా స్కూల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ప్రిన్సిపల్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు ఎలక్ట్రికల్ ఇంజనీర్ కొండ్రు శ్రీకాంత్,జయలక్ష్మి, అనురాధ లక్ష్మి, జీవన శ్రీ,కోటేశ్వరమ్మ, విజయ కుమారి, లీల, శకుంతల పాల్గొన్నారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బొమ్మల సెంటర్‌లో గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్చూరు నియోజకవర్గ జనసేన నాయకులు, ప్రవాసాంధ్రులు మన్నెం శ్రీకాంత్ సౌజన్యంతో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం జరిగింది. చిరంజీవి జన్మదిన వేడుకలలో అభిమానులు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తలిపారు. సినిమాలతో పాటు రాజకీయాలలోను రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెదపూడి విజయకుమార్, మండల అధ్యక్షులు విన్నకోట అజయ్, నాయకులు కారంపూడి సందీప్‌తేజ, మణికుమార్, అచ్చుకోలు సతీష్, కందా సురేంద్ర, బాలా, చంటి, ఒగ్గిశెట్టి నరసింహం, చిరంజీవి అభిమానులు కోటా శ్రీనివాసరావు, కూటమి నాయకులు, తదితరులు ఉన్నారు.

బాల త్రిపుర సుందరి దేవి విగ్రహ పునఃప్రతిష్ఠ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కటకానిపల్లి గ్రామంలో బాల త్రిపుర సుందరి దేవి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని మూడు రోజులపాటు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వెలుదండ నాగేశ్వరరావు దంపతులు, మరియు ఆ గ్రామ ప్రజలు వేదమంత్రాల మధ్య, వేద పండితులచే, బాల త్రిపుర సుందరి దేవి, నాగదేవత, మరియు దేవతల విగ్రహాలచే ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇచ్చేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

ఏపీ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండల సమస్యల గురించి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు కురిచేడు బిజెపి పార్టీ అధ్యక్షులు పురంగి నాగేశ్వరరావు గురువారం తెలిపారు. మండలంలో ప్రధాన సమస్యలైనా ఏపీ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం గురించి గుంటూరు నుండి కురిచేడు మీదుగా తిరుపతి వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను రైలును కూర్చొని స్టేషన్లో నిలుపుదల చేయాలని ఇంకా మరికొన్ని సమస్యలపై విజయవాడలో బిజెపి పార్టీ కార్యాలయంలో వైద్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కలిసి అర్జీ అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు మరియు కురిచేడు మండల నాయకులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కి విరాళం

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన మల్లిపెద్ది హనుమంతరావు అన్న క్యాంటీన్ నిర్వహణకు 10,000 చెక్కును విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు గురువారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి అన్న క్యాంటీన్‌లను మూసేసి పేదల నోటి దగ్గర ముద్దను తీసేసాడని తెదేపా ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి చంద్రబాబు తన సహృదయత చాటుకున్నారన్నారు. మల్లిపెద్ది హనుమంతరావు చేసిన ఈ మంచి పని మరెందరికో స్ఫూర్తిని ఇస్తోందన్నారు. పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి రూ. 10వేలు విరాళం అందించి గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

కందిలో పొలంబడి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు గ్రామ పంచాయతీ పరిధిలో మండల వ్యవసాయ అధికారి పి మధుబాబు ఆధ్వర్యంలో కందిలో పొలంబడి కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమం పంట కోసే వరకు ప్రతి 15 రోజులకు జరుగుతుందని అన్నారు. రైతులు పెట్టుకున్న పొలాల్లో రైతులు పండించిన విత్తనాన్ని వేసేటట్లయితే ముందుగా విత్తన శుద్ధి చేసుకోవాలని ఇందుకుగాను కార్బన్డైజమ్ క్లోఫ్రెడ్ ట్రైకోడెర్మా విరిడీలను వాడుకోవచ్చు అధికంగా పురుగు మందులకు అయ్యే వ్యయాన్ని తగ్గించి ఆర్థిక దిగుబడి వచ్చేలా చేయడమే పొలంబడి ఉద్దేశమని రైతులు అనుభవాలు తెలుసుకొని వారికి సాంకేతిక సలహాలు అందిస్తూ పొందేలా చేయడమే ఈ పొలంబడి ఈ కార్యక్రమంలో రైతులు గాల వ్యవసాయ నాయకులు వెంకటేష్ రామాంజి నాయకులు పాల్గొన్నారు.

మర్రిపూడి ఎస్సై రమేష్ బాబుని కలిసిన నాయకులు

విశాలాంధ్ర-మర్రిపూడి : మర్రిపూడి మండల నూతన ఎస్సైగా రమేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మర్రిపూడి మండల ఎస్సీ సెల్ విభాగం నాయకులు ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సైని కలిసిన వారిలో జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జార్జి,ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు, కొండ్రు జాన్, నేలపాటి నరసయ్య, గురిజాల పెద్దయ్య, గురిజాల సామెలు తదితరులు ఉన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కర్లపాలెం : సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో చిరంజీవి వీరాభిమాని ఆకుల వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో మెగాస్టార్ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలు తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఏర్పరచుకుని, నటనకు జీవనం పోసిన నటులలో ఒకరు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. అంతేకాకుండా ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో ఆదరాభిమానాలు పొందరని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాని ఆయన తెలిపారు.

వేములవాడ రాజరాజేశ్వరి సన్నిధిలో దారపనేని, గుర్రం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, తెలజాల ప్రసాదు, పచ్చవ బాబు, బింగి నారాయణ లు వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానమును గురువారం సందర్శించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయానికి సంబంధించి మొక్కుకున్నా మొక్కును తీర్చుకున్నారు. అమ్మవారికి ఉగ్ర నరసింహారెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం గోశాలను సందర్శించి గోశాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నూతన ఎస్ఐగా శివ బసవరాజు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల నూతన యస్ఐగా శివ బసవరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సాంబ శివయ్య విఆర్‌కు వెళ్ళారు. అయితే ఆయన స్థానంలో శివ బసవరాజును జిల్లా ఉన్నత అధికారులు నియమించారు. అందులో భాగంగా ఆయన తన పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఎవరైనా సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

ట్రస్ట్ మెడికల్ రిహాబులేషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర -ఒంగోలు :
స్థానిక కర్నూల్ రోడ్ లోని డాక్టర్ మనం సింగయ్య చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ (పాత ఆలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్) నందు గురువారం మెడికల్ రిహాబులేషన్ సెంటర్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, దామచర్ల నాగ సత్య లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ ఏవి సుందర్ రావు మాట్లాడుతూ కొత్త నూతన విధానంలో , ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ రిహాబులేషన్ సెంటర్,నే ఇన్ పేషెంట్ సర్వీస్ ప్రారంభం ప్రకాశం జిల్లాలో మరి ఎక్కడా లేనివిధంగా ఒంగోలు వాసుల కి, అందుబాటులో ఈ యొక్క మెడికల్ రిహాబులేషన్ సెంటర్ మరియు ఇన్ పేషంట్ సర్వీస్, క్యూ ఆర్ ఎస్టి మరియు హెచ్ బి ఓ టి థెరపీలను ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి పేషెంట్ కు శస్త్ర చికిత్స కన్నా ఆ తర్వాత తీసుకునే వైద్యమే ఎంతో ముఖ్యమైనది అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మెరుగైన మరిన్ని వైద్య సేవలు అందించేందుకే ఈ మెడి రిహాబులేషన్ సెంటర్ ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ ఆలూరి ప్రభాకర్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారికి ఈ రీహబియులేషన్స్ సెంటర్ అమృతం వంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ మౌనిక, డాక్టర్ సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్ కేర్ స్టూడియో అండ్ గ్యారేజ్ ప్రారంభం

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలులో దక్షిణ బైపాస్ వద్ద పొగాకు బోర్డు ప్రక్కన శ్రీ ప్రియ ఏజెన్సీ కార్ కేర్ స్టూడియో అండ్ గారేజీ లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్ కేర్ సెంటర్ యాజమాన్యం కార్తీక్, చైతన్య మాట్లాడుతూ కార్లకు సంబంధించి అన్ని రకాల రిపేర్లు, డెకరేషన్స్, స్పేర్ పార్ట్స్ అన్ని ఒకే చోట లభించాలని లక్ష్యంతో ఈ కార్ కేక్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ వద్ద కేవలం కొన్ని కంపెనీలకే సంబంధించి కాకుండా, అన్ని రకాల కంపెనీల కార్లను అతి తక్కువ ధరలకే ఒరిజినల్ స్పేర్ పార్ట్స్‌తో బాగు చేయించడం జరుగుతుందన్నారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్ పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.వి శివకుమార్ యువతకు మత్తు పదార్థాల గురించి,హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గంజాయి,మద్యం,సిగరెట్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటికి బానిసలు కాకుండా తమ జీవితాలు కాపాడు కోవాలని, డ్రగ్స్ గురించి సమాచారాన్ని డయల్ 100కు తెలపాలన్నారు.సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వలన సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలలో పోలీసు సిబ్బంది,యువత తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ సభలు

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామలో గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రజాక్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించటం గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొంటారని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తించటం గ్రామ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునిన్నారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టేందుకు కావలసిన పనులను గుర్తించేందుకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 23న శుక్రవారం నిజాంపట్నం మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎన్.నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్లు, హార్టీకల్చర్,మల్బరీ,ఆపెన్యూ ప్లానిటేషన్,సీసీ డ్రైయిన్లు,బీటీ రోడ్లు,పౌల్ట్రీ షెడ్లు,సోక్ పిట్స్ మొదలగు పనులు గుర్తించి గ్రామసభల ద్వారా తీర్మానం ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు.

మినుము పంట పరిశీలన

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో సాగు చేసిన మినుముపైరుని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి శ్రీనివాస రావు, మండల వ్యసాయాధికారి కిరణ్ కుమార్ సందర్శించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు వలన మినుము పైరు బెట్టకు వచ్చినట్లు గుర్తించినట్లు తెలిపారు.ఈ బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు రైతులు నీటి అవకాశం వున్నా చోట ఒక తేలిక పాటి తడిని ఇచ్చుకోవాలన్నారు. నీరు ఇచ్చేందుకు అవకాశం లేని చోట ఎకరానికి 1కిలో మల్టీ- కె(13-0-45) లేదా 500 మీ లీటర్ల నానో యూరియాని పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే పైరు వయసు 20 నుంచి 25 రోజులు వయసులో ఉదర,చిప్పెర,గరిక లాంటి గడ్డి జాతి కలుపు ఉంటె క్విజాలోఫోప్ ఈథైల్ 400 మిల్లీమీటర్ ఎకరాకు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంగం నాయకులు కృష్ణమూర్తి, గ్రామా విఏఏ చైతన్య, రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సుభానికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గుంటూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పత్రికా విలేఖరి సుభానికి జర్నలిస్ట్ వెల్ఫేర్ అధ్యక్షుడు బొద్దుకూరి ధనరాజ్,అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. అసోసియేషన్ కార్యదర్శి గోపిశెట్టి రాఘవ మాట్లాడుతూ పత్రిక విలేకరిగా ఎందరో పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించిన సుభాని అనారోగ్యంతో బాధపడటం బాధాకరమైన విషయం అన్నారు. సుభాని త్వరగా కోలుకుని ఆరోగ్యంతో ఇంటికి రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఉప్పాల శ్రీనివాసరావు,అసోసియేషన్ సభ్యులు శీలం సాగర్, మార్పు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలలో పాల్గొనండి : ఎంపీడీవో

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 23న జరిగే గ్రామసభలను ప్రజలు విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వేటపాలెం ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేయవలసిన పనులు చేయబడిన పనులు గుర్తించబడిన పనులకు సంబంధించి వివిధ పంచాయతీల్లో కేటాయించబడిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ గ్రామ సభలను పంచాయతీ కార్యదర్శులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది నిర్వహిస్తారన్నారు.

25 నుంచి జీ తెలుగులో ఆదివారమూ సీరియల్స్

విశాలాంధ్ర - ఒంగోలు: జీ తెలుగులో ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఈ నెల 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండు నూరేళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యారాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయన్నారు.ఈ నాన్ స్టాప్ సీరియల్ ట్రీట్‌తో పాటు ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్లాక్ బస్టర్ హిట్ పిండం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ను కూడా అందిస్తోందన్నారు.

రెండు పేర్లు నాకు సంబంధించినవి

కె పరమేశ్వర, తండ్రి కరియప్ప, వయస్సు 49 సంవత్సరాలు. **శాశ్వత చిరునామా:** దొడ్డబ్యాన, అంబ్లిగోలా తాలూకా, షిమోగా జిల్లా, కర్ణాటక రాష్ట్రం-577214.,
ప్రస్తుత చిరునామా: వాణి నగర్, టంగుటూరు గ్రామం మరియు మండలం-523274., ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

నేను ఇక్కడ డిపోనెంట్‌ని, నేను పై చిరునావాలో నివసిస్తున్నాను. నేను నిరక్షరాస్యుడిని. నా అసలు పేర్లు **కె పరమేశ్వర మరియు ఎస్ రమేశ్** అనేవి. ఒకే వ్యక్తి యొక్క వేర్వేరు పేర్లు కాలానుగుణంగా కొన్ని పత్రాలలో ఉపయోగించబడతాయి, కానీ రెండు పేర్లు నాకు చెందినవి. కాబట్టి నేను సంబంధిత అధికారులను అభ్యర్థిస్తున్నాను, దయచేసి నా పేరు **కె పరమేశ్వర** అని పరిగణించండి. నా **ఆధార్ కార్డ్ నెం.2017 5784 0681**గా ఉన్నది. పైన చెప్పిన విషయాలు నాకు తెలిసినంత వరకు నిజం మరియు సరైనవి. దీనికి సంబంధించి ఏదీ దాచలేదు.

నా అడ్రస్సు: కె పరమేశ్వర, వాణి నగర్, టంగుటూరు గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్

డయేరియా నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : జల్ జీవన్ మిషన్ డిపిఎంయు గుంటూరు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పేటేరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ సి. హెచ్ బాబూజీ అధ్యక్షతన డయేరియాపై అవగాహన ర్యాలీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ పి.తేజ్ సంగీత్ మాట్లాడుతూ నీరు వృధా చెయ్య రాదని, సంరక్షించే బాధ్యత అందరిదన్నారు. ప్రతిరోజు గోరువెచ్చని నీటిని తాగడం ద్వారా జీర్ణ క్రియ బాగా పనిచేస్తుందని తెలియజేశారు.సురక్షితమైన త్రాగునీరు,పౌష్టిక ఆహారం,పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చన్నారు.సిహెచ్ఓలు సుజీవనిరాణి,లావణ్య ఈ అతిసారా వ్యాధి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ద్రావణమును తీసుకోవాలని, వైద్యులని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు.ఏఎన్ఎం సిరోమణి, మండల కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కలిపించారు.అంగన్వాడీ టీచర్ ఆశా కార్యకర్త విద్యార్థులకు ఏడు విధాలైన హ్యాండ్ వాష్ మార్గాలను ప్రాక్టికల్గా చేసి చూపించారు,విద్యార్థులతో చేయించారు.ఈ కార్యక్రమములో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తేజస్విని,కృష్ణ వేణి నీటి పరీక్షలు గురించి విద్యార్థులకు వివరించారు.ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ బాబూజి మాట్లాడుతూ డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నామని తెలియజేశారు.అలాగే మానసిక వికాసానికి శారీరక వ్యయామాలు కూడా అవసరమని యోగా, ధ్యానం కూడా చెయ్యాలన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది.ర్యాలీలో విద్యార్థులు కాచి చల్లార్చిన నీరు తాగాలని, డయేరియాని అంతం చేయడమే మా పంతం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మండల సమన్వయకర్త, ఆశలు, అంగన్వాడి టీచర్లు, వైద్య ఆరోగ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమాల్లో గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శు భాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. దర్శి టౌన్లో టిడిపి నాయకులు వల్లెపు నారాయణ తమ్ముడి కూతురి ఓణీల వేడుకలో, దర్శి మండలం రాజంపల్లి లోని రావి వారి కళ్యాణ వేడుకలు, తాళ్లూరు మండలం చింతలపాలెంలో లేళ్ల వారి సత్యనారాయణ స్వామి వారి వ్రతం కార్యక్రమం, బొద్దికూరపాడులోని పొలంరెడ్డి వారి కళ్యాణ మహోత్సవంలో లక్కవరం గ్రామంలో కర్నా వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్నారు.

వధూవరులను చిన్నారులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమం డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హాస్పిటల్ని ప్రారంభించిన లక్ష్మి : దర్శిలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లారెడ్డి మల్టి స్పెషల్టి హాస్పిటల్ని నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

14వ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 14వ తేదీన జరుగబోయే నేషనల్ లోక్ అదాలతో భాగంగా గిద్దలూరు కోర్ట్ ప్రాంగణంలో నేషనల్ లోక్ అదాలత్ జరుగునని కావున కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకొని గిద్దలూరు కోర్టులో పెండింగ్ లో ఉన్న అన్ని రకముల సివిల్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు,చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులు, టెలిఫోన్ ప్రీలిటిగేషన్ కేసులు, కోర్టుల వరకు వెళ్లని ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించు కోవలసినదిగా గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికారసంస్థ చైర్మన్ ఏ. ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. లోక్ అదాలత్ అవార్డుపై అప్పీలు ఉండదని, సివిల్ కేసుల్లో కోర్టులకు కట్టిన ఫీజు రెవిన్యూశాఖ ద్వారా వాపసు చేయబడుతుందని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పోలవరం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు అయ్యాయి. బాపట్ల జిల్లా పర్చూరు చెందిన పటాన్ సూరజ్ తమ ద్విచక్ర వాహనంపై పొదిలి వెళు తున్నాడు. అదే సమయంలో పూరి మెట్ల నుండి అద్దంకి వెళుతున్న కారు పోలవరం ఆర్చి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పఠాన్ సూరజ్కు కుడి కాలికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సోలార్ ఏర్పాటుకు పొలాన్ని పరిశీలించిన సీజెయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని శంకరాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 20 ఎకరాలలో సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు గురువారం రైతులతో ఏపీ సీపీడీసీఎల్(సీజెయం చీఫ్ ఇంజనీర్ డి సుబ్బారావు రైతులతో చర్చించారు.

జయమ్మను హత్య చేసిన దుండగులను అరెస్టు చేయాలి

- **ప్రభుత్వం ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి**
- **ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల రాష్ట్ర నాయకులు నాగాంజనేయులు**

విశాలాంధ్ర - రేపల్లె : సత్య సాయి జిల్లా హిందూపురం మండలం మణుగూరు గ్రామ పొలిమేరలో జయమ్మ(56) గొర్రెల కాపరిని దొంగలు దారుణంగా హత్య చేసి,ఆ కుటుంబ జీవనాధారమైన 14 మేకలను అపహరించుకొని పోయిన సంఘటనలో హత్య చేసిన హంతకులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల రాష్ట్ర నాయకులు పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ జయమ్మ కుటుంబ జీవనాధారమైన గొర్రెల కాపరుల వృత్తిలో జీవిస్తున్న పేద మహిళపై ఇది జరిగిన ఈ సంఘటన పట్ల ప్రభుత్వము, పోలీసులు,తక్షణమే స్పందించి బాధితురాలికి రూ. 15 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంతకులు అపహరించిన 14 మేకలను కూడా రికవరీ చేసి బాధితురాలి కుటుంబ సభ్యులకి అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో విషపూరితమైన బుడమాకు తిని 20 గొర్రెలు మరణించిన సంఘటనపై గొర్రెల కాపరులైన కురువ శ్రీనివాసులు,కురువ కృష్ణ,కురువ మల్లయ్య,కురువ లింగన్నలకు రూ. 3 లక్షలు నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన గొర్రెల కాపరులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని,ప్రతి గొర్రె పిల్లకుప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించి నష్ట పరిహారాన్ని అందజేయాలన్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గొర్రెలు,మేకలకువచ్చే జబ్బులకు గాలి కుంటి వ్యాధులు,నట్టలు,బొబ్బరోగం వంటి వ్యాధుల నివారణకు పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి గొర్రెలకు సీజనల్గా వచ్చే వ్యాధులను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని,గొర్రెల,మేకల పెంపకందార్లను ఆదుకోవాలని నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దివి సాయిబాబు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - రేపల్లె : సీపీఎం రేపల్లె డివిజన్ నాయకులు, కార్మికనేత కామ్రేడ్ దివి సాయిబాబు 18వర్ధంతి సభ రేపల్లె సీపీఎం కార్యాలయం కొరటాల మీట్టింగ్ హాల్లో గురువారం జరిగింది. ముందుగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్,దివి సాయిబాబు సతీమణి దివి రజని,కుమార్తె దివి జాహ్నవిలు సాయిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కామ్రేడ్ సాయిబాబు రేపల్లె సీపీఎం కార్యదర్శిగా, సీఐటీయూ,చేనేత కార్మిక నేతగా పాత రేపల్లె తాలూకా ప్రాంతంలో కార్మిక,రైతాంగ,వ్యవసాయ కార్మిక, చేనేత కార్మికులు ఉద్యమాల్లో అనేక పోరాటాలు చేసి తుదిశ్వాస విడిచేవరకు పనిచేశారని తెలిపారు. ఈ వర్ధంతి సభలో కుటుంబ సభ్యులు దివి.రజని, కె.జోషి,దివి.జాహ్నవి, కె.విరాన్స్, సిపిఎం నేతలు వై.కిషోర్, కె.అశ్వీరదాం, కె.గోపీ,ప్రజాసంఘాలు నాయకులు కె.సాయి ప్రసాద్,జె.ధర్మరాజు, వై.నవీన్ పాల్గొన్నారు.

కొమరోలు పోలీస్ స్టేషన్ సందర్శించిన గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు గిద్దలూరు సిఐ జె.రామకోటయ్య కొమరోలు పోలీస్ స్టేషన్ను సందర్శించి స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్టుకి పంపాలి అన్నారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. ముఖ్యంగా గంజాయి, పేకాట, గుటకపై ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చెయ్యాలి అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్ఐ మధు సుధన్ రావు కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-శింగరాయకొండ : శింగరాయకొండలోని చిరంజీవి వీరాభిమానులు అడుసుమల్లి సుధాకర్, మోరుబోయిన వెంకటరావు ఆధ్వర్యంలో శింగరాయకొండలో పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకును కట్చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్కె రసూల్, శ్రీను, పలని, రాజ, ఖాజాహుసేన్, రవి, బాలకోటయ్య, మోహన్, చాంద్బాషా, మనోజ్, గోరంట్ల కళ్యాణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సుందర్నగర్లోని పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేంద్ర పాల్గొని ఆయన చేతుల మీదుగా అందజేశారు.

ఎస్సైగా నాగమల్లేశ్వరరావు బాధ్యతలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు నూతన ఎస్సైగా నాగమల్లేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన దిశా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించారు సాధారణ బదిలీలో భాగంగా టంగుటూరు కు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగమల్లేశ్వరరావుకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

ఈదర మల్లయ్యకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెం నియోజకవర్గంలో మన టీడీపీ యాప్ ద్వారా ప్రజలకు సమాచారం చేరవేయుటలో టాప్ పర్ఫార్మర్గా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్యకు గురువారం ఎర్రగొండపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అందజేశారు.

నేడు గ్రామ సభలు నిర్వహించాలి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలోని అన్ని పంచాయితి కేంద్రాల్లో 23వ తేదీన ఆయా పంచాయితి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస కుమార్ తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టనున్న పనులకు సంబంధించి ఆమోదం కోసం ఈ గ్రామ సభలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ గ్రామసభలకు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని చేపట్టనున్న ప్రతి పాదనలకు ఆమోదం తెలియ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ శాఖల ద్వారా చేపట్ట బోవు పనులను తెలపాలన్నారు.

ఎన్జీవో అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యే వేగేశన శంకుస్థాపన

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : పట్టణంలోని ఎన్జీవో హోం ప్రాంగణంలో బాపట్ల యూనిట్ అధ్యక్షులు పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన మీటింగ్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గురువారం శంకుస్థాపన చేశారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్‌కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూల ప్రభుత్వమని, ఎన్జీవో నాయకత్వానికి ముఖ్యంగా బాపట్ల ఎన్జీవో సంఘానికి ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందించడం హర్షించవలసిన విషయమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల కుమార్,ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు సిహెచ్ పురుషోత్తం నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్, జి.శ్రీనివాసరావు, ఎస్.సతీష్ కుమార్, షేక్ నాగూర్ షరీఫ్, జి.ఇసాక్, డివిఎస్.నాగరాజు, పి.వి.ఎస్ రాయుడు, ఏ.పరిశుద్ధ రావు, బి.ప్రసాదరావు, యు. నరసింహారావు, సయ్యద్ గయాజ్ సంయుక్త కార్యదర్శి, ఇ.వి.నాగేశ్వరరావు, సరళ కుమారి, వెంకటేశ్వరమ్మ, సునంద పాల్గొన్నారు.

మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలు

– అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మొక్కలు మానవ జాతి జీవన అంతర్భాగాలని,వాటిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని, అవి లేనిదే మానవ మనుగడ అసాధ్యమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి పేర్కొన్నారు.బాపట్ల వ్యవసాయ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా అమ్మ పేరుతో ఒక మొక్క నాటి,దాని పరిరక్షణ బాధ్యత వహించాలని చాటిన ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా చెట్ల పెంపకం అనివార్యమని,వాటి మనుగడ పట్ల ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి మొక్కలు నాటుటకు మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్.కె.శ్రీనివాస రావు, డాక్టర్. ఎం.శ్రీనివాస రావు, డాక్టర్ కె.విజయ్ ప్రకాష్, డాక్టర్ ఎం.సంధ్య నిర్వహించగా బోధన, బోధనేతర సిబ్బంది, బి.యస్సీ విద్యార్థులు పలు మొక్కలను నాటినట్లు ఆమె వెల్లడించారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర – రేపల్లె : కోల్‌కతాలోని ఆర్‌జీకార్ వైద్యశాలలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాలును మట్టుపెట్టాలని జనతా దళ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన అన్నారు.అభం శుభం తెలియని చిన్నారుల నుంచి వృద్ధాప్యంలో ఉన్న మహిళలపై అత్యాచారానికి పాల్పడుతున్న మనిషి రూపంలో ఉన్న మానవ మృగాలను వెంటాడి,వేటాడి పట్టుకొని న్యాయ స్థానంలో నిలబెట్టి,చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,వారిని ఉరి తీయాలని సాయిబాబా డిమాండ్ చేశారు.

ఉచిత ఇసుక విధానంపై నూతన మార్గదర్శకాలు

- అందుబాటులో 7.366.45 మెట్రిక్ టన్నుల ఇసుక
- కూలీ రవాణా ధర చెల్లించి ఇసుక పొందొచ్చు
- కలెక్టర్ జె.వెంకటమురళి
- అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు : ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర – బాపట్ల : ఉచిత ఇసుక విధానంలో సమస్యలన్నింటిని పరిష్కరించేలా ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను జారీ చేసిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఇసుక కావలసిన ప్రజలు గ్రామ సచివాలయాలకు వెళ్లి కేవలం కూలి, రవాణా ధర చెల్లిస్తే సరిపోతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌కి ఆధార్, మొబైల్ నెంబర్, ఇసుక చేర వేయాల్సిన గమ్యస్థానం చిరునామానిస్తే ధరను తెలియపరుస్తారన్నారు. ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఇసుక లభ్యతపై dmgohapatlasand complaints@myyahoo.com వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చన్నారు. ఇతర ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 18004256032కు కాల్ చేయవచ్చన్నారు. తద్వారా అక్రమాలు అరికట్టవచ్చన్నారు. 15 కిలోమీటర్ల పరిధిలో ఇసుక తరలించడానికి రవాణా ధరను నిర్ణయించామన్నారు. అలాగే 16 నుంచి 30 కిలో మీటర్ల ఒక ధర, 31 నుంచి 45 కిలో మీటర్లకు ఒక ధర, మరో 46 నుంచి 60 కిలో మీటర్ల వరకు ఒక ధరను నిర్ణయించామన్నారు. ఇసుక రవాణా చేసే ట్రక్కు లారీ ట్రాక్టర్ వంటి వాహనాలు జిల్లాలో 300 ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ వాహనాల వివరాలన్నింటిని ఆన్ లైన్ లో నమోదు చేసి యునిక్ ఐడి నెంబర్ కేటాయిస్తామన్నారు. యూనిక్ ఐడి ఉన్న వాహనాలలో మాత్రమే ఇసుక రవాణాకు అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. రేవుల వద్దకు అన్ని వాహనాలను అనుమతి ఇవ్వడం లేదనే అపోహలు ప్రచారాలకు పూర్తిగా అడ్డుకట్ట వేస్తున్నామన్నారు.బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలం అనుమనమూరు గ్రామంలో 1,767 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అద్దంకి మండలం తిమ్మాయపాలెం గ్రామంలో 4971 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉండగా, మార్టూరు మండలం మార్టూరు గ్రామంలో 630.45 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందని వివరించారు. ప్రస్తుతం మొత్తంగా 7.366.45 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. ఇసుక రేవు నుంచి 15 కిలోమీటర్లకు వరకు ఆరు చక్రాల వాహనంలో 10 టన్నుల ఇసుక రవాణా చేయడానికి రూ. 2,000లు ధర నిర్ణయించామన్నారు. పది చక్రాల వాహనంలో 16 టన్నుల ఇసుక రవాణా ధర రూ. 3000లుగా నిర్ణయించా మన్నారు. 12 చక్రాల వాహనంలో 21 టన్నుల ఇసుక రవాణా ధర రూ. 4000లు, అలాగే ట్రాక్టర్ లో ఐదు టన్నుల ఇసుక రవాణా చేయడానికి రూ. 1,500 లను చార్జీలను నిర్ణయించామన్నారు. అక్టోబరు-15 నుంచి జిల్లాలోని ఐదు ఇసుక రేవులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇసుక లభ్యత ఆధారంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గ కేంద్రాలలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు. చేస్తామన్నారు. సెప్టెంబరు-11 నుంచి కాంప్రహెన్సివ్ ప్లానును ప్రభుత్వం అమలు చేయనుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వాహన దారులు ఇసుకను రవాణా చేయాలని జిల్లా ఎస్.వి. తుషార్‌డూడీ అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారమిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. తెలిపారు.ప్రజలనుంచి వాహనదారులు అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆందోళనకర స్థాయిలో పెద్దప్రేగు, పురీష నాళ క్యాన్సర్

ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ రమణారెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రస్తుతం పెద్దప్రేగు, పురీషనాళ క్యాన్సర్లు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని, దీని పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని నగరంలోని హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యూరీ క్యాన్సర్ సెంటర్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు హెచ్ సి జి లో గురువారం జరిగిన మెడికల్ సదస్సులో ఆయన మాట్లాడుతూ మన జీవనశైలి పరంగా గణనీయమైన మార్పులు మన మొత్తం ఆరోగ్యంపై, ముఖ్యంగా మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయన్నారు. నిశ్చల జీవన శైలి అలవాట్లు అధిక ఒత్తిడి స్థాయిలతో పాటుగా తరచుగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, తక్కువ ఫైబర్ కలిగిన ఆధునిక ఆహారం తీసుకుంటుండటం వల్ల పేగు ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత కల్పించిందన్నారు. రోగనిరోధక పనితీరు నుండి మానసిక ఆరోగ్యం వరకు మొత్తం ఆరోగ్య పరముగా మన పేగులు పోషిస్తున్న కీలక పాత్ర గురించి మనం మరింత తెలుసుకున్నప్పుడు, మన జీర్ణవ్యవస్థకు సంభావ్య ప్రమాదాలను నివారించాల్సిన ఆవశ్యకత తెలుసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. వీటిలో, పెద్దప్రేగు పురీష నాళక్యాన్సర్ మన దృష్టిని ఆకర్షించే ముఖ్యమైన ఆందోళనలుగా నిలుస్తాయన్నారు. పెద్దప్రేగు పురీషనాళ క్యాన్సర్‌లను, సమిష్టిగా కొలొరెక్టల్ క్యాన్సర్‌గా సంబోధిస్తారని, ఇది ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ఆరోగ్య సమస్య అని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మూడవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా, ఈ వ్యాధికి సంబంధించిన ప్రమాదాలను అర్థం చేసుకోవడం, సకాలంలో తగిన చికిత్స తీసుకోవడం , మెరుగైన ఫలితాల కోసం దాని తొలి సంకేతాలను గుర్తించడం చాలా కీలకం అన్నారు. కొలొరెక్టల్ క్యాన్సర్ పెద్దప్రేగులో లేదా పురీషనాళంలో ప్రారంభమవుతుందని, ఇది సాధారణంగా పాలిప్స్ అని పిలువబడే చిన్న, క్యాన్సర్ లేని పెరుగుదలగా ప్రారంభమవుతుందన్నారు. ఇది చికిత్స చేయకుండా వదిలేస్తే కాలక్రమేణా క్యాన్సర్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. అనేక కారణాలు కొలొరెక్టల్ క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతాయని, 50 ఏళ్ల తర్వాత ప్రమాదం గణనీయంగా పెరుగుతుందన్నారు. కొలొరెక్టల్ క్యాన్సర్‌తో అనుబంధంగా ఉన్న కారణాల చేత ప్రమాదం మరింతగా పెరుగుతుందన్నారు. బీఫ్ వంటి ఎర్రటి మాంసం, ప్రాసెస్ చేసిన మాంసాలు అధికంగా ఉన్న ఆహారం, తక్కువ ఫైబర్ తీసుకోవడం, సాధారణ శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, ధూమపానం, అధిక మద్యపానం వంటి జీవనశైలి కారకాలు గణనీయంగా దోహదం చేస్తాయన్నారు. అదనంగా, క్రోన్స్ వ్యాధి లేదా పెద్ద ప్రేగు అల్సర్లు వంటివి కొలొరెక్టల్ క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతాయన్నారు. ముందస్తుగా గుర్తించడం చికిత్స చేయడం కోసం తొలి సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యం అన్నారు. అధికంగా విరేచనాలు, మలబద్ధకం లేదా మల స్థిరత్వంలో మార్పు వంటివి ఉంటాయని, పురీష నాళం వద్ద రక్తస్రావం లేదా మలంలో రక్తం పడటం, ఈ రక్తం ప్రకాశవంతమైన ఎరుపు లేదా చాలా ముదురు రంగులో కనిపిస్తే అది మరొక హెచ్చరిక సంకేతంగా నిలుస్తుందన్నారు. తిమ్మిరి, గ్యాస్ లేదా తగ్గని నొప్పితో సహ నిరంతర పొత్తికడుపులో అసౌకర్యాన్ని విస్మరించకూడదన్నారు. వివరించలేని కారణాల చేత బరువు తగ్గడం, నీరసం లేదా అలసట, మలం పూర్తిగా ఖాళీ కాలేదనే భావన కూడా సంభావ్య సూచికలు గా చెప్పారు.

ఈ లక్షణాలు ఇతర పరిస్థితుల వల్ల కూడా సంభవించవచ్చని గమనించడం ముఖ్యం. అయినప్పటికీ, అవి కొన్ని వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం చాలా ముఖ్యం అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా వ్యాయామం, పండ్లు, కూరగాయలు తృణధాన్యాలు అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవటం వంటివి అవసరమన్నారు. రెగ్యులర్ స్క్రీనింగ్ చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారికి లేదా ఎక్కువ ప్రమాద కారకాలు ఉన్నవారికి ఈ పరీక్షలు తప్పనిసరి అన్నారు. స్క్రీనింగ్ పద్ధతులలో కోలోనోస్కోపీ, మలంలో రక్త నమూనాల పరీక్ష, ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడోస్కోపీ సిటికోలోనోగ్రఫీ ఉన్నాయన్నారు. స్క్రీనింగ్ ద్వారా ముందస్తుగా సమస్య గుర్తించడం వలన చికిత్స ఫలితాలు మెరుగుపడటంతో పాటుగా మనుగడ రేటు గణనీయంగా మెరుగుపడుతుందని డాక్టర్ రమణారెడ్డి వివరించారు.